# సీఎం కేసీఆర్ కృషి తోనే అన్ని వర్గాలకు గుర్తింపు

- గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం చైర్మన్ కొమ్ము అశోక్



గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం చైర్మన్ అశోక్‌ను సన్మానిస్తున్న యాదవ సంఘం నాయకులు

మందమర్రి, అక్టోబర్ 3 : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత స్వపరిపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు తగిన గుర్తింపు ఇస్తున్నారని రాష్ట్ర గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా చైర్మన్ కొమ్ము అశోక్ అన్నా రు. ఉద్యోగ బాధ్యతలు చేపట్టడంతో పాటు ఇటీవల చెన్నైకి చెందిన సంస్థతో సేవా కార్యక్రమాల్లో డాక్టరేట్ పొందిన సందర్భంగా మంగళవారం మందమర్రి పట్టణంలో యాదవ సంఘం సభ్యులు పూలమాలలు, శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతోనే తనకు కులబాంధవులకు సేవ చేసే అవకాశం లభించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని, అర్హులందరికీ గొర్రెలను పంపిణీ చేస్తామని చెప్పారు. యాదవుల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. యాదవ యువకులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు లయోల కుమార్, చిలువేరు రవి యాదవ్, బట్టి పర్వతాలు, రాకేశ్ యాదవ్, కొమ్ము రాజయ్య, రామసాని శేఖర్, ఎగ్గేటి రాజేశ్వర్, రవి, జే శ్రీనివాస్, కృష్ణ, కనవేని శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన
- పలు గ్రామాల్లో పంటల పరిశీలన

చెన్నూర్ రూరల్, అక్టోబర్ 3: రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన అన్నారు. మండలంలోని ఆస్నాద్ గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పంటలను ఆమె పరిశీలించారు. రైతులు ఏయే పంటలు సాగు చేస్తున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓత్కులపల్లి గ్రామంలో బంతి సాగు, చేపల పెంపకం, వరి, పత్తి పంటలను ఆమె పరిశీలించారు. పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వివరించారు. వర్షాకాలంలో అధిక వర్షాల సమయంలో తీసుకోవాల్సిన రైతులు అప్రమత్తంగా ఉంటూ ఏఈవోల సూచనలను పాటించాలని తెలిపారు. సేంద్రియ వ్యవసాయంతో కలిగే ప్రయోజనాలు, ఆయిల్ పాం పంటల సాగుపై రైతులకు వివరించారు. నానో యూరియా, ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని, రసాయన ఎరువుల వాడకాలను తగ్గించాలని సూచించారు. రసాయన ఎరువులతో భూసారం దెబ్బతింటుందని వివరించారు. రైతులు రుణమాఫీ పడడం లేదంటూ అయోమయానికి గురికావద్దని, ప్రభుత్వం దశలవారీగా రుణమాఫీ చేస్తున్నదని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని రైతులకు సూచించారు. ఆస్నాద్ రైతు వేదికలో పంటల సాగు, రైతులకు ఉన్న సందేహాలపై ఏవో కవిత రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు సాగర్, రాజశేఖర్, వనదేవి రైతులు పాల్గొన్నారు.



ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన



సాగులో సూచనలు చేస్తున్న అధికారులు

# వన్య ప్రాణుల సంరక్షణకు కృషి చేయాలి

- జాతీయ వన్యప్రాణి వారోత్సవాల్లో అటవీ శాఖ అధికారులు అవగాహన ర్యాలీ

చెన్నూర్, అక్టోబర్ 3: వన్య ప్రాణుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అటవీ శాఖ అధికారులు సూచించారు. అటవీశాఖ ఆధ్వర్యంలో చెన్నూర్ పట్టణంలో జాతీయ వన్యప్రాణి వారోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అటవీశాఖ సబ్ డివిజన్ కార్యాలయం నుంచి మండలంలోని కిష్టంపేటలో సమీపంలోని జోడు వాగుల వద్ద ఉన్న అంబేద్కర్ అర్బన్ ఏకో పార్కు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో వన్యప్రాణులను సంరక్షించాలని నినాదాలు చేశారు. అనంతరం అర్బన్ ఏకో పార్కులో వన్యప్రాణుల సంరక్షణపై అటవీశాఖ ఉద్యోగులకు ఎఫ్‌డీవో ఎస్ రమేశ్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ ఎఫ్ఆర్వో శివకుమార్, చెన్నూర్ అటవీశాఖ సబ్ డివిజన్ పరిధిలోని ఉద్యోగులు పాల్గొన్నారు.




వారోత్సవాల్లో పాల్గొన్న అటవీశాఖ అధికారులు

## విద్యార్థులకు పోటీలు

వాంకిడి, అక్టోబర్ 3: జాతీయ వన్యప్రాణుల వారోత్సవాల సందర్భంగా మంగళవారం వాం కిడి అటవీ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ని కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాల వి ద్యార్థులకు అడవులు, వన్యప్రాణుల ప్రాముఖ్యత పై చిత్ర కళా పోటీలు నిర్వహించారు. కార్యక్రమం లో కుమ్రం భీం జిల్లా ఆసిఫాబాద్ డిప్యూటీ ఆర్వో సరోజా రాణి, సవాతి ఎఫ్ఎస్వో భగవంత్ రావు, వాం కిడి ఎఫ్ఎస్వో సత్యనారాయణ, నౌదరి ఎఫ్ఎస్వో ఈతారుద్దీన్, ఖనర్గాం ఎఫ్ఎస్వో లక్ష్మణ్, ఎఫ్‌బీవోలు శ్రీవిద్య, ఉమారాణి ఉన్నారు.

రెబ్బెన, అక్టోబర్ 3: సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయంలో చిత్రలేఖన పోటీ లు నిర్వహించినట్లు రేంజ్ అధికారి నిజాము ద్దీన్ తెలిపారు. విజేతలకు బహుమతులు ఇచ్చారు.



రెబ్బెన: పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

## కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ల పంపిణీ



పంచాయతీ కార్యదర్శులకు కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో, ఎంపీవో

కోటపల్లి, అక్టోబర్ 3 : కోటపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను ఎంపీడీవో కే భాస్కర్, ఎంపీవో అక్తర్ మోహియొద్దీన్ పంపిణీ చేశారు. గ్రామీణ యువత క్రీడల్లో రాణించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. తాజాగా ప్రతి క్రీడా ప్రాంగణానికి ఒక్కో కేసీఆర్ స్పోర్ట్స్ కిట్‌ను అందజేయగా మండలంలోని 31 గ్రామ పంచాయతీలకు పంపిణీ చేశారు. స్పోర్ట్స్ కిట్స్‌ను అందుబాటులో ఉంచి క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనేలా చూడాలని ఎంపీడీవో, ఎంపీవో సూచించారు.

## గోదావరిలో దూకి సింగరేణి కార్మికుడి ఆత్మహత్య

జైపూర్, అక్టోబర్ 3: శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్‌కే 8లో పనిచేస్తున్న ఎస్‌కే పాషా మంగళవారం ఉదయం ఇందారం వైపు గోదావరిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డట్లు జైపూర్ పోలీసులు పేర్కొన్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం..జైపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇందారం గోదావరి బ్రిడ్జి వద్ద తన చెప్పులు, ఐడీ కార్డు, బైక్ వదిలి గోదావరిలో దూకాడన్నారు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. బైక్ నంబర్, ఐడీ కార్డు ఆధారంగా శ్రీరాంపూర్ ఏరియా ఆర్‌కే 8 కాలనీ భగత్‌సింగ్ నగర్‌కు చెందిన ఎస్‌కే పాషాగా గుర్తించినట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. మృతదేహం కోసం గాలిస్తున్నట్లు వెల్లడించారు.

## 11 మందిపై కేసు

గర్మిళ్ల, అక్టోబర్ 3 : మంచిర్యాల జిల్లా కేంద్రంలో ముగ్గురిపై అకారణంగా దాడిచేసి గాయపర్చిన 11 మందిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ జగదీశ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. మంచిర్యాలలో గణేశ్ నిమజ్జనం రాంనగర్ గణేశ్ మండపం వద్ద డ్యాన్స్ చేసే విషయమై నరేందర్‌కు, అదే ప్రాంతానికి చెందిన అంకం నితిన్‌కు గొడవ జరిగింది. స్థానికులు, స్నేహితుల జోక్యంతో గొడవ సద్దుమణిగింది. మరుసటి రోజు నితిన్, వాసు, నితిశ్‌ను మాట్లాడుకుందాం రమ్మని నరేందర్, ఆయన స్నేహితులు పిలిపించి ఒక్కసారిగా తన స్నేహితులతో కలిసి రాడ్లు, హాకీ కర్రలతో దాడి చేశారు. ఈ దాడిలో నితిన్ తలపై తీవ్ర గాయాలు కాగా వాసు, నితిశ్‌కు స్వల్ప గాయాలయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు బిట్టు, వివేక్, దీపక్, సందీప్, జైన్, శివ, చందు, వినయ్, నరేందర్, అఫ్రోజ్, రవిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గృహహింస కేసులో ఒకరికి జైలుశిక్ష

బెల్లంపల్లిరూరల్, అక్టోబర్ 3: గృహహింస కేసులో బెల్లంపల్లి పట్టణానికి చెందిన దొంత యుగేంధర్‌కు ఒక సంవత్సరం సాధారణ జైలుశిక్షతో పాటు రూ.వెయ్యి జరిమానా విధిస్తూ మంగళవారం బెల్లంపల్లి జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఎన్.ముఖేశ్ తీర్పు వెలువరించినట్లు వన్‌టౌన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ బన్సీలాల్ తెలిపారు. 2015వ సంవత్సరంలో తన భర్త దొంతుల యుగేంధర్ తనను శారీరకంగా, మానసికంగా హింసిస్తూ అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని ఫిర్యాదు చేయగా అప్పటి ఏఎస్ఐ జీ.రమేశ్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ జరుపగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఏ.సత్యనారాయణ కోర్టులో చార్జీషీట్ వేశారని తెలిపారు. అప్పటి కోర్టు పీసీ కొట్టె సురేశ్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అజయ్‌కుమార్ 6గురు సాక్షులతో తన వాదనలు వినిపించగా నేరం రుజువుకావడంతో నిందితుడికి జైలుశిక్ష, జరిమానా విధిస్తూ తీర్పునిచ్చినట్లు ఆయన తెలిపారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రదానం

కెరమెరి, అక్టోబర్ 3: చిత్రలేఖనం పోటీల్లో విజేతలైన విద్యార్థినులకు కెరమెరి ఎఫ్ఆర్వో సయ్యద్ మజారుద్దీన్ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. మండలం లోని మోడీ కేజీబీవీ విద్యార్థినులకు వన్యప్రాణి వారోత్స వాల సందర్భంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో మంగళ వారం చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించా రు. ఈ పోటీల్లో ఉత్తమ వ్యాసరచన, చిత్రలేఖనం చేసిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఎఫ్‌బీవో రామయ్య, కేజీబీవీ ప్రత్యేకాధికారి మీనా ఉన్నారు.